ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 10.10.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో వచ్చే నెల 19 నుంచి ఇందిరమ్మ బీమా పథకం పున ప్రారంభమవుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.
2. అర్హులైన పేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
3. హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.
4. రాష్ట్ర వ్యాప్తంగా ఎంగిల పూలతో బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

**ఇందిరమ్మ బీమా**

రాష్ట్రంలో వచ్చే నెల 19న ఇందిరమ్మబీమా పథకం పునః ప్రారంభవుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. దీని కింద ప్రతి పేద కుటుంబానికి 5 లక్షల బీమ సదుపాయం కలుగుతుందని తెలిపారు. ఈరోజు ఖమ్మంలో జరిగిన ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నద్ధత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ... ఈ పథకం వర్తించేందుకు తెలంగణాలోజన్మించడమే ప్రధాన అర్హత అని , కులం మతం , ఆదాయం వంటి వి పరిగణనలోకి రావని

వివరించారు. రాజీవ్ యువ వికాస పథకం కూడా అదే రోజు ప్రారంభయవుతుందని కూడా చెప్పారు. పట్టభద్రులు అందరూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని , ఓటర్లుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. డిగ్రీ పట్టా పొందిన ప్రతి ఒక్కరూ మళ్లీ నూతనంగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీటీసీ/ఖమ్మం/డెస్క్

**పొంగులేటి**

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ దశల వారీగా ఇంది రమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసర రెడ్డి చెప్పారు. ఖమ్మం రూరల్ మండలం, పోలేపల్లిలో 4.65 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే రోడ్ల పనులకు ఆయన ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ , రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేస్తుందని చెప్పారు.

**పిటిసి, ఖమ్మం**

**కోమటిరెడ్డి**

హైదారాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 6 +2 వరులుగా విస్తరించే పనులను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 12 వేల 73 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు ఇప్పటికే అనుమతిలభించిందని

చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి ఉత్తర భాగంలో సుమారు 161 కిలోమీటర్ల మేర భూసేకరణ పూర్తయిందని, కేంద్ర మంత్రివర్గం నుంచి ఆమోదం రావలసి ఉందని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 25 వేల కోట్ల రూపాయలవిలువ గల పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్ లో వచ్చేనెల 19 నుంచినాలుగు రోజుల పాటు ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్ సీ) 85వ సదస్సు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ఐఐటీ, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులను ఆ చర్చల్లో భాగస్వాములను చేస్తామన్నారు. డెస్క్

**సీఎం**

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం , వర్షాధారపరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లుండి మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. అనంతరం సచివాలయం నుంచి శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. రైతులతో కూడా ముచ్చటిస్తారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ తెలిపారు. రాష్ట్రంలో కరవు ప్రభావిత మండలాలపై ప్రాథమిక నివేదికలు సిద్ధం చేయాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ చేపట్టాలని ఆయన సూచించారు.

డెస్క్

**కిషన్ రెడ్డి**

కాంగ్రెస్ తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు ఎన్నికల సంస్థలు వంటి రాజ్యాంగ వ్యవస్థలను తప్పుపడుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఆరు స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలు

కావడం, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతికూల రాజకీయాలను ప్రజలు తిరస్కరించినట్లయిందని ఆయన వ్యాఖ్యానించారు. ఆ పార్టీ వాస్తవాలను గ్రహించి ఓటర్లను గౌరవించడం నేర్చుకోవాలని కిషన్ రెడ్డి హితవు పలికారు.

డెస్క్

**బీజేపీ**

కేంద్ర ఎన్నిలక సంఘం సంఘం పారదర్శకంగా బోగస్ ఓట్లను తొలగించడాన్ని,వరుస ఓటములతో ఉన్న కాంగ్రెస్ భరించలేకపోతోందని బీజీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు వ్యాఖ్యానించారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల ప్రజాస్వామ్యానికి కలిగే మేలును , కాంగ్రెస్ చేస్తున్న అసత్య ప్రచరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ కార్యకర్తలకు సూచించారు.

డెస్క్

**గిరిజన**

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న గిరిజన సమస్యలపై చర్చించి , పరిష్కరిచేందుకు గిరిజన సలహా మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు కోరారు. ఆ మేరకు గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు వినతి పత్రం అందచేశారు. షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనల హక్కుల పరిరక్షించవలసి ఉందన ఆయన అన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల అమలు, భూ పంపిణి ప్రక్రియను వేగవంతం చేయడం తదితర సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని ఆయన గవర్నర్ కు విజ్ఞప్తి చేశారు.

డెస్క్

**బతుకమ్మ**

బతుకమ్మ వేడుకలు 'ఎంగిలిపూల బతుకమ్మ'తో వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాల ప్రాంగణాలలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పూల పండుగలో ప్రతిరోజు ఒక్కో విశేష పేరుతో గౌరమ్మను పూజిస్తారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై అటుకులు, ముద్దపప్పు, నానే బియ్యం, అట్ల, అలిగిన, వేపకాయల, వెన్నముద్దల బతుకమ్మల వరుసలో వేడుకలు జరుగుతాయి. ఈనెల 18న నిర్వహించే 'సద్దుల బతుకమ్మ'తో ఈ మహోత్సవం ఘనంగా ముగుస్తుంది. బతుకమ్మ పండుగ సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. గౌరమ్మ ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, తెలంగాణ వైభవం ప్రపంచవ్యాప్తంగా విరాజిల్లాలని గవర్నర్ తమ సందేశంలో ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని , సాంస్కృతిక వైభవాన్ని చాటే ఈ పూల పండుగను ఆనందోత్సాహాల మధ్య ఐక్యతతో జరుపుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

డెస్క్

**ప్రయాణికులు**

దసరా సెలవుల నేపథ్యంలో సొంత ఊళ్లకు వెళ్లే వారితో హైదరాబాద్‌లోని బస్టాండ్‌లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. ఆర్టీసీ 7 వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈనెల 18 వరకు వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడుపుతామని, 20-26వ తేదీల మధ్య తిరుగు ప్రయాణానికి బస్సులు

అందుబాటులో ఉంటాయని ఆ సంస్థ తెలిపింది.కాగా పాఠశాలలకు ప్రభుత్వం నేటి నుంచి ఈనెల 22 వరకు సెలవులు ప్రకటించింది.

డెస్క్

**వరంగల్ NIT**

దేశానికి నైపుణ్యం గల సాంకేతిక నిపుణులను అందించి న వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ **NIT** 68వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంస్థ పూర్వ విద్యార్థి పద్మశ్రీ పురష్కార గ్రహీత చంద్రమౌళి జీవిత సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ .. చంద్రమౌళి

త్వరలో నిట్ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ ఎంటర్ ప్రెన్యూర్ కాంక్లేవ్ నిర్వహిస్తామని **NIT** సంస్థ ప్రతినిధి డాక్టర్ రమ చెప్పారు.

బైట్ ... రమ

పిటిసి, వరంగల్

**ఎర్రబెల్లి దయాకర్ రావు**

మహబూబాబాద్ జిల్లా ఏర్ప డి పదేళ్లు పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు వేడుకలు జరుపుకున్నారు. మాజీ మంత్రి ఎరబెల్లి దయాకర్ రావు, తదితరులు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పిటిసి, మహబూబాబాద్

**పీఎం సూర్యఘర్**

కేంద్ర ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ కింద అందిస్తున్న రాయితీలతో సోలార్ ప్లాంట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఆసిఫాబాద్ సర్కిల్ సూపరిం టెండెంట్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే వినియోగదారులకు సూచించారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... ఉత్తమ్ జాడే

**పిటిసి, ఆసిఫాబాద్**

**ధాన్యం కొనుగోలు**

జనగామ జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ అధికారులను ఆదేశించారు. జనగాం మండలంలోని షామీర్ పేట గ్రామంలో ఏర్పాటైన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఈరోజు సందర్శించారు.

పిటిసి, జనగాం

**శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు**

రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అన్ని శక్తి ఆలయాలను రంగురంగుల దీపాలతో అలంకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

పిటిసి, సిరిసిల్ల

**నాబార్డ్ - మై భారత్**

నాబార్డు, మై భారత్ సహకారంతో నిఫ్ట్ హైదరాబాద్ నిర్వహించిన ఖాదీ 5కె రన్ ఈరోజు పూర్తయింది. భారతీయ వస్త్ర సంస్కృతిని, చేనేత గొప్పతనాన్ని యువతకు చేరువ చేసేందుకు విద్యార్థులు ఈ రన్ ను చేపట్టారు.

డెస్క్